# జూన్ 8, 9 తేదీల్లో ఐసెట్

- ఈ నెల 10వ తేదీ నుంచి మే 3 వరకు దరఖాస్తులు
- నోటిఫికేషన్ విడుదల చేసిన ఎంజీ వర్సిటీ

నల్లగొండ టూటౌన్: తెలంగాణ ఐసెట్-2025 నోటిఫికేషన్‌ను మహాత్మాగాంధీ యూనివర్సిటీ (ఎంజీయూ) అధికారులు గురువారం విడుదల చేశారు. ఐసెట్ ఛైర్మన్‌గా ఎంజీయూ వైస్ ఛాన్స్‌లర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, కన్వీనర్‌గా రిజిస్ట్రార్ అల్వాల రవి వ్యవహరించనున్నారు. 2025-26 సంవత్సరంలో ఎంబీఏ, ఎంసీఏలో ప్రవేశాల కోసం జూన్ 8, 9వ తేదీల్లో నిర్వహించనున్న ఐసెట్ పరీక్షకు ఈ నెల 10 నుంచి మే 3వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. రాష్ట్ర వ్యాప్తంగా 16 ఆన్‌లైన్ పరీక్ష కేంద్రాల్లో ఐసెట్ నిర్వహించనున్నారు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు పరీక్ష ఫీజు రూ.550, ఇతర అభ్యర్థులకు రూ.750గా నిర్ణయించారు. రూ.50 అపరాధ రుసుంతో మే 17 వరకు, రూ.500 అపరాధ రుసుంతో మే 26 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో పొరపాట్ల సవరణకు మే 16 నుంచి 20వ తేదీ వరకు అవకాశం కల్పించారు. ఐసెట్ పరీక్ష నాలుగు విడతలుగా నిర్వహిస్తారు. రోజుకు రెండు పూటలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పరీక్షలు జరగనున్నాయి. పరీక్ష ప్రాథమిక కీ జూన్ 21న విడుదల చేయనున్నారు. అభ్యంతరాలు తెలిపేందుకు జూన్ 22 నుంచి 26 వరకు అభ్యర్థులకు అవకాశం ఉంటుంది. జూలై 7వ తేదీన తుది కీ, పరీక్ష ఫలితాలను విడుదల చేయనున్నారు. అభ్యర్థులు మోడల్ పేపర్, ఆన్‌లైన్ దరఖాస్తులు, ఇతర పూర్తి వివరాల కోసం htt pr@//icet.trche.ac.in వెబ్‌సైట్‌లో చూడవచ్చు.

# కళాశాలల తనిఖీల్లో విద్యామండలి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులు రాష్ట్రంలోని ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్ తదితర కళాశాలల తనిఖీలకు శ్రీకారం చుట్టారు. విద్యామండలి ఉపాధ్యక్షుడు ఆచార్య ఇటిక్యాల పురుషోత్తం రెండు రోజుల నుంచి కళాశాలలను తనిఖీ చేస్తున్నారు. గురువారం ఘట్‌కేసర్‌లోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలను తనిఖీ చేశారు. సాధారణంగా ఆయా వర్సిటీల ఆచార్యులు తనిఖీలు చేస్తుంటారు. అకస్మాత్తుగా విద్యామండలి నుంచి రావడంతో కళాశాలల అధికారులు ఆశ్చర్యపోతున్నట్లు తెలిసింది. ఆయన కాలేజీల్లో వసతులు ఎలా ఉన్నాయి.. తదితర వివరాలు తెలుసుకున్నారు. ఏమైనా అనుమానాలున్నా.. ఇతర ఫిర్యాదులు వచ్చినా ఆయా విశ్వవిద్యాలయాలకు చెప్పి తనిఖీలు చేయించి నివేదికలు తెప్పించుకోవాలి తప్ప.. నేరుగా విద్యామండలి అధికారులు తనిఖీలకు వెళ్లడంపై విమర్శలు వస్తున్నాయి. దీనిపై రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ఆచార్య వి.బాలకిష్టారెడ్డిని వివరణ కోరగా.. ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలలపై ఫిర్యాదులు వస్తున్నందున మౌలిక వసతులు, అధ్యాపకులు తదితర అంశాలపై చెక్‌లిస్ట్ రూపొందించి పరిశీలిస్తున్నామని చెప్పారు. అవి తనిఖీలు కాదని.. అసలు కళాశాలల్లో ఏం జరుగుతోందో రెండు మూడింటిని పరిశీలించాలని నిర్ణయించామని పేర్కొన్నారు.

...బిత యొక్క వేలం

రూ.10,000.00

నోటీసు లేకుండానే 11.03.2025
...తర్వాత వెంటనే మూసివేయబడుతుంది.
...బడుతున్నది. పూర్తి వివరాలను ప్రభుత్వ
...యము నుండి పొందవచ్చును.
...ష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ
...3 2025 ఆర్థిక శాఖ

# జేఎన్‌టీయూలో కొనసాగుతున్న వీసీ తనిఖీలు

కూకట్‌పల్లి, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో వీసీ ప్రొఫెసర్ టి.కిషన్ తనిఖీలు కొనసాగుతున్నాయి. ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత పరీక్షల విభాగం, కళాశా... దృష్టి కేంద్రీకరించారు. కళాశాలలో సమస్యలు, మెరుగుపరచాల్సిన అంశాలు, చేపట్టాల్సిన కార్యక్ర... సుకునేందుకు రెండు రోజులుగా ఆయన విభాగాల వారీగా తనిఖీలు చేపట్టిన విషయం తెలిసిందే... భాగంగా గురువారం కళాశాలలోని సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్ విభాగాలను ఆయన పరిశీలిం... గతి గదులు, విద్యార్థుల సంఖ్య, కోర్సుల నిర్వహణ, ఫ్యాకల్టీ పనితీరు గురించి అడిగి తెలుసుకు... సందర్భంగా ఆయన పలువురు విద్యార్థులతో మాట్లాడారు. రెక్టార్ డా.కె.విజయ్‌కుమార్‌రెడ్డి, రి... వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపల్ డా.జి.వి.నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# Naga Raju appointed EFLU Vice-Chancellor

**The Hindu Bureau**
HYDERABAD



Nagalapalli Naga Raju will take charge of EFLU for a period of five years or until he attains the age of 70, whichever is earlier.

Nagalapalli Naga Raju has been appointed as the Vice-Chancellor of the English and Foreign Languages University (EFLU). His appointment was approved by President Droupadi Murmu in her capacity as the Visitor of the university, as per the official communication from the Ministry of Education, Government of India, dated March 6.

Mr. Naga Raju, who was serving as the Vice-Chancellor of Gangadhar Meher University, Odisha, will now take charge of EFLU for a period of five years or until he attains the age of 70, whichever is earlier.

With over 37 years of experience in teaching, research, and university administration, he has held key positions in various institutions, including the Central University of Karnataka and Rajiv Gandhi Central University in Arunachal Pradesh. His expertise in English literature and commitment to academic excellence have earned him recognition both in India and abroad.

A prolific researcher, he has published numerous scholarly articles and books and has participated in international conferences, including those organised by the South Asian Literary Association in Seattle, USA, and the Modern Language Association (MLA) in Glasgow, UK.

His administrative experience includes serving as Head of the Department of English for 11 years, Dean of Languages for three terms, and Registrar for two years.